# పిల్లల బొమ్మల

# అమర్త్యసేన్



బొర్రా గోవర్ధన్

పిల్లల బొమ్మల

# అమర్త్యసేన్



రచన

**బొర్రా గోవర్ధన్**

శాంతి నికేతన్, నగరం

సంపాదకుడు

డాక్టర్ **వెలగా వెంకటప్పయ్య**

ప్రచురణ

**స్వాతి బుక్ హౌస్**

28-22-20 రెహమాన్ వీధి, అరండల్‌పేట, **విజయవాడ** 520 002

పిల్లల బొమ్మల

# అమర్త్యసేన్

రచన

ముఖ చిత్రం

లోపలి బొమ్మలు
తెనాలి

©
విజయవాడ 520 002
సెల్ 9848082432

టైప్ సెట్టింగ్
తెనాలి.

వెల :60-00

ముద్రణ

విజయవాడ 520 002

## విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1 | పరిచయం | 3 |
| 2 | శాస్త్రాలకు పుట్టినిల్లు | 4 |
| 3 | శాంతి నికేతన్ ఒడిలో | 10 |
| 4 | మనమంతా మానవులం | 14 |
| 5 | ఢాకా మత గొడవల్లో | 14 |
| 6 | ప్రెసిడెన్సీ కళాశాలలో | 16 |
| 7 | కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో | 17 |
| 8 | ఆర్థిక శాఖాధిపతిగా | 19 |
| 9 | ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ | 22 |
| 10 | ఢిల్లీ నుండి మళ్ళీ లండన్‌కు | 23 |
| 11 | కేన్సర్ నుండి విముక్తి | 24 |
| 12 | ఈవాతో జీవితం | 25 |
| 13 | విశ్వవిద్యాలయాల ప్రాంగణాలలో | 28 |
| 14 | నోబెల్ బహుమతి | 29 |
| 15 | కరువుపై యుద్ధం | 30 |
| 16 | మానవ అభివృద్ధి సూచిక | 32 |
| 17 | స్త్రీ పురుష అసమానతలు | 34 |

# పరిచయం



అమర్త్యసేన్ విశ్వవిఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త. ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాకరమైన నోబెల్ బహుమతి అందుకున్నారు. పండిత కుటుంబంలో జన్మించారు. స్వయంకృషితో ఆర్థిక శాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించారు. మన దేశ ఆర్థిక పరిస్థితికి అనుగుణమైన ప్రణాళికల రూపకల్పనకు సూచనలిచ్చారు. సమాజంలో అన్ని తరగతులవారు బాగా చదువుకొంటేనే ప్రగతి సాధించగలరని స్పష్టం చేశారు. విద్య అసమానతలను తొలగిస్తుందని చెప్పారు. ఆ మహనీయుని సంగ్రహ చరిత్రే ఈ చిన్న గ్రంథం.

# శాస్త్రాలకు పుట్టినిల్లు

సకల శాస్త్రాలకు భారతదేశం పుట్టినిల్లు. క్రీస్తుపూర్వం ఎన్నో వందల సంవత్సరాలకు ముందే గణిత, ఖగోళ, వైద్య శాస్త్రాలు ఈ పుణ్యభూమి మీద పుట్టాయి. ఆర్యభటుడు, వరాహమిహిరుడు, భాస్కరుడు, చరకుడు, ధన్వంతరి, శుశ్రుతుడు... ఇలా ఎంతోమంది విజ్ఞానవేత్తలు ఈ నేల మీద పుట్టారు. వ్యాసుడు, వాల్మీకి, పరాశరుడు లాంటి కవి పండితులు, మనువు లాంటి స్మృతి కర్తలూ, మహావీరుడు, బుద్ధభగవానుని లాంటి మత ప్రవక్తలు... ఈ దేశంలో పుట్టిన మహానుభావులు.

అన్ని విజ్ఞాన, మత శాస్త్రాల మాదిరే మానవ సమాజ నిర్మాణానికి అవసరమైన రాజనీతి శాస్త్రం కూడా ఈ నేల మీదే క్రీస్తు పూర్వం ఎప్పుడో వేలాది సంవత్సరాలకు ముందే పుట్టింది.

సమాజం అనేది ఒక సమష్టి వ్యవస్థ. సమాజాలు ఏర్పడక ముందు మానవులు జంతువుల్లా బ్రతికేవారు. ప్రకృతిలో దొరికిన కాయలు, పండ్లు, గింజలు తినేవారు. పచ్చి మాంసం, చేపలు ఇలా ఏది దొరికితే అది తినేవారు. ఈ స్థితిని ఆటవిక స్థితి అంటారు.



ఆటవికులైన మానవులకు ఆహారాన్ని ప్రోగుజేసుకోవడమే తెలుసు గానీ, సంపాదన తెలియదు. సంపాదన అంటే సేకరించిన ఆహారాన్ని దాచుకొని కరువు రోజుల్లో తినడం.

కాలక్రమంలో... క్రమేపీ మానవుడు సంపాదన పరుడయ్యాడు. పంటలు పండించటం నేర్చుకొన్నాడు. పండిన ధాన్యాన్ని నిల్వ చేసుకోగలిగాడు. దానికంటే ముందుగా జంతువుల్ని మచ్చిక చేసుకొని పెంచుకోగలిగాడు. గొర్రెలు, బర్రెలు, ఆవులు, గుర్రాలు, గాడిదలు, పందులు, కోళ్ళు, ఇలా... జంతువుల్ని పెంచుకొని పశు సంపదను పెంచుకొన్నాడు. ఇలా చేయడం ఏ ఒక్క మానవునివల్లో కాదు. కొందరు కలిసి ఈ పనిని సమష్టిగా చేయాలి. అందుకే వారంతా ఒక కుటుంబంగా కలిసి ఉన్నారు. ఇలా కుటుంబం ఏర్పడింది.



ఆహారం సేకరించి బ్రతికే దశలో ఎవరి వెతుకులాట వారిదే. ఒకరిపై ఒకరి ఆధిపత్యంగానీ, ఆహారం కోసం పోట్లాటలు గానీ లేవు. ఎప్పుడైతే సంపాదన వచ్చిందో... ఆహారం నిల్వ చేసుకొన్న ఒక సమూహంపై ఆహారం లేని మరో సమూహం దాడి చేయడం ప్రారంభించింది. బలవంతులు, బలహీనుల్ని ఓడించి వారి సంపాదనని దోపిడీ చేసేవారు. ఇలా ఈ దాడులు... వ్యక్తుల మధ్య, కుటుంబాల మధ్య, సమూహాల మధ్య... జరగడం పరిపాటిగా మారింది.

మరి ఇలాగే... ఎప్పుడూ కొట్లాటలతో, దాడులతో ఏ ఒక్కరికీ రక్షణ లేకపోతే ఎలా? అని ఆలోచించి... ఒక సమూహంలోని వారంతా పరస్పరం సమైక్యంగా ఉండాలని ఆశించారు. వీరిని అలా సమైక్యంగా ఉంచే బాధ్యత ఆ సమూహంలో కొందరు తీసుకున్నారు. అలా ఆ బాధ్యతలు తీసుకున్న వారే కాలక్రమంలో పాలకులుగా మారారు. ఈ పాలకులు ఆ సమూహంలోని అంతర్గత సమస్యల్ని పరిష్కరించేవారు. ఇతర సమూహాల నుండి తమ సమూహాన్ని రక్షించేవారు.

ఇలా కాలక్రమంలో రాజులు... సైనికులు ఏర్పడ్డారు. రాజ్యాలు వచ్చాయి. రాజ్యం అనేది ఒక పెద్ద సమూహం. ఆ సమూహానికి అధిపతి రాజు. ప్రభువు.

ప్రభువులు తమకు వచ్చిన ఈ అవకాశంతో క్రూరులై, విలాసవంతులై, చివరకి తమ రాజ్య ప్రజల్ని కూడా పీడించే పీడకులయ్యారు.

ఇలాంటి ప్రభువుల్ని కూడా కట్టు దిట్టం చేయడం కూడా సమాజానికి చాలా అవసరం. రాజ్యం అంటే ప్రజలేకాని, ప్రభువు కాదు. కాబట్టి ప్రభువుకు కూడా కొన్ని నీతి నియమాలు ఉండాలని ఆదేశించారు. అంటే...

ఒక రాజ్యంలో ప్రజలు పరస్పరం స్నేహ భావంతో మెలగాలంటే... ఆ ప్రజలు కొన్ని నీతి సూత్రాలు పాటించాలి. ప్రజలు, ప్రభువులు ఈ నీతి సూత్రాలకు కట్టుబడి ఉండాలి. అలా ఉన్నప్పుడే ఆ సమాజం శుభప్రదంగా ఉంటుంది. సుఖదాయకమవుతుంది. అందుకే ఆయా పరిస్థితుల్ని బట్టి, ఒక్కొక్క రాజ్యం ఒక్కొక్క విధంగా నీతి సూత్రాలను పాటిస్తూ వస్తూంది. ఆయా రాజ్యాలలో ఉన్న పండితులు అక్కడి ప్రజలు పాటించాల్సిన నీతి సూత్రాల్ని రచించారు.

మానవుల్ని ఆటవిక దశ నుండి ఆధునిక దశకు చేర్చడానికి ఈ నీతిసూత్రాలే మార్గదర్శకాలు.

నీతితోపాటు, ఆయా సమాజాలలో మనుష్యుల మధ్య ఎలాంటి ఆర్థిక సంబంధాలు ఉండాలో కూడా కొందరు చెప్పారు. వీళ్ళనే ఆర్థికవేత్తలు అంటారు. ప్రజల మధ్య ఉండాల్సిన ఆర్థిక సంబంధాల్ని వివరించే శాస్త్రమే అర్థశాస్త్రం.

'అర్థం' అంటే 'సంపద' అని ఈనాడు మనం అనుకొంటున్నాం. కాని మొదటగా "ప్రజలు" అనే అర్థంతోనే ఈ "అర్థం" అనే పదాన్ని వాడారు ఆర్థికవేత్తలు.

ఖగోళ, వైజ్ఞానిక శాస్త్రాలు ప్రకృతి శాస్త్రాలు. గణితశాస్త్రం ప్రకృతిని కొలిచే శాస్త్రం. కానీ, అర్థశాస్త్రం మానవ సామాజిక శాస్త్రం. మనుషులు తమ అవసరాల కోసం ఏర్పాటు చేసుకొన్న శాస్త్రం. ఈ శాస్త్రాన్ని ఏర్పాటు చేసుకోవాలంటే ఆ సమాజం ఎంతో అభివృద్ధి చెందినదై ఉండాలి. ఆటవిక, అనాగరిక లక్షణాలు పూర్తిగా పోగొట్టుకొని నాగరిక సమాజంగా ఎదిగి ఉండాలి. అలాంటి నాగరిక సమాజాలు మాత్రమే అర్థశాస్త్రాన్ని రచించుకొని, దాని ద్వారా సమాజాన్ని నడిపించుకోగలవు. ఇలా చూస్తే భారత సమాజం ఎంతో పూర్వకాలంలోనే నాగరిక సమాజంగా అవతరించిందని అర్థం కాగలదు.

ఇందుకు మనమెంతో గర్వించాలి. మనకు బాగా తెలిసిన అర్థశాస్త్రవేత్త కౌటిల్యుడు. అతనే చాణక్యుడు. కౌటిల్యుని తర్వాత ఆర్థికవేత్తగా ప్రపంచ



**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Amartyasen

* * *